RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 479 | 26 సెప్టెంబర్ శనివారం 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

### మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు



అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు.

నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ మొహమ్మద్'

# ఉత్తమ ప్రజాసేవ అవార్డు

- రళలోని నీలంబూరులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు
- తెలంగాణలో సంక్షేమ పథకాలకు గుర్తింపుగా ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వెల్లడి
- మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే నిజమైన నివాళి అని పేర్కొన్న రేవంత్
- కేంద్ర ప్రభుత్వంపై ఓట్లు, పార్టీలు, నిధుల దొంగతనం అంటూ తీవ్ర విమర్శలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.తెలంగాణలో రైతులు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు.రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## బడా గణేశ్ శోభాయాత్ర

### : పోలీసులతో కలిసి స్టెప్పులేసిన దానం నాగేందర్



హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన శోభాయాత్ర వైభవంగా సాగుతోంది. ఈ వేడుకల్లో భాగంగా దానం నాగేందర్ ఉత్సాహంగా నృత్యం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శుక్రవారం వైభవంగా సాగుతున్న శోభాయాత్రలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బందోబస్తు విధుల్లో ఉన్న కొందరు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి దానం నాగేందర్ నృత్యం చేశారు. ఇటీవల విడుదలైన 'ప్యారడైజ్' చిత్రంలోని ఒక పాటకు ఆయన ఉత్సాహంగా స్టెప్పులు వేసి వేడుకల్లో జోష్ నింపారు. పండుగ వాతావరణంలో ఆయన చేసిన ఈ నృత్యం అక్కడ ఉన్న భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దానం నాగేందర్ నృత్యంపై నెటిజన్లు విభిన్న రీతుల్లో స్పందిస్తున్నారు. కొందరు ఆయనలోని ఉత్సాహాన్ని ప్రశంసిస్తుండగా, మరికొందరు ఈ అంశంపై రాజకీయ కోణంలో వ్యాఖ్యలు చేస్తున్నారు.

### కాళేశ్వరం జలాశయాలు నింపండి..



## రైతుల ఆవేదన

# కనిపిస్తలేదా?

- గోదావరిలో భారీగా వరద పోతుంటే.. బురద రాజకీయాలా?

- రంగనాయకసాగర్‌లో నీళ్లులేక నర్మెట పామాయిల్ ఫ్యాక్టరీ బంద్

గోదావరి నదిలో భారీగా వెళ్తున్న వరద జలాలను ఎత్తిపోసి కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను నింపాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటలపాటు అన్ని మోటర్లను నడుపాలని కోరారు. రాష్ట్రంలో ఒకవైపు వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, మరోవైపు గోదావరిలో భారీగా వరదనీరు పోతున్నా ఆ వరదను ఎత్తిపోసి జలాశయాలను నింపడంలో కాంగ్రెస్ సర్కార్ చోద్యం చూస్తున్నదని విమర్శించారు. ఈ మేరకు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుక్రవారం హరీశ్‌రావు లేఖ రాశారు. అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్లు డెడ్‌స్టోరేజీలో ఉన్నాయని, 50 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న మల్లన్నసాగర్‌లో ప్రస్తుతం సుమారు 13 టీఎంసీల నీరే ఉన్నదని ఆ లేఖలో పేర్కొన్నారు.

మల్లన్నసాగర్‌ను పూర్తిస్థాయిలో నింపితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతోపాటు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మూసీ ప్రాజెక్టుకు కూడా నీటిని తరలించే అవకాశం ఉంటుందని సూచించారు. కొండపోచమ్మసాగర్‌లో 15 టీఎంసీలకు 6 టీఎంసీలే ఉన్నాయని, ఆ రిజర్వాయర్‌ను నింపితే యాదాద్రి-భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియో గం చేసుకోవాలనే ఉద్దేశంతో 141 టీఎంసీల సామర్థ్యంతో అప్పటి సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారని గుర్తుచేశారు.

### ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోయండి

ఎల్లంపల్లి నుంచి వరదనీటిని ఎత్తిపోసి మిడ్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపాలని హరీశ్‌రావు సూచించారు. ఆ రిజర్వాయర్లను నింపితే దాదాపు 5 లక్షల ఎకరాలకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. మిడ్‌మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ)లో ప్రస్తుతం సుమారు 11 టీఎంసీల నీరే ఉన్నదని, ఎల్ఎండీకి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయని పేర్కొన్నారు. దీంతో పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి-భువనగిరి, మేడ్చల్-మలాజిగిరి, హైదరాబాద్ జిల్లాల పరిధిలోని రైతులు, ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రంగనాయకసాగర్‌లో నీరు లేక సిద్దిపేట జిల్లా నర్మెటలోని పామాయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. ఎల్ నినోను సాకుగా చూపి బాధ్యత నుంచి సర్కార్ తప్పించుకోవద్దని హితవు పలికారు. రాజకీయాలను పకనబెట్టి గోదావరిలో వరద నీరు అందుబాటులో ఉన్నప్పుడే దానిని ఎత్తిపోసి జలాశయాలను నింపాలని, జాప్యంచేస్తే అందుబాటులో ఉన్న నీటిని కోల్పోయే ప్రమాదం ఉన్నదని ఆ లేఖలో పేర్కొన్నారు.

## కాశమ్మ ఆరోపణలపై సీఎం స్పందించాలి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత ఇలాకా అయిన వంగూరు మండల పరిధిలోని ఎస్సీ ప్రజాప్రతినిధులు, మహిళలపై తీవ్ర వివక్ష కొనసాగుతున్నదని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజమెత్తారు. ఆ మండలంలోని జాజాల గ్రామ సర్పంచ్ కాశమ్మ చేసిన ఆరోపణలపై సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని, శాసనసభ స్పీకర్‌పై చూపుతున్న శ్రద్ధ ఆమెపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు.ట్రావెల్ గైడ్‌లు చదవండి సీఎం గారూ మీలోని అపర దళిత ప్రేమికుడు ఎక్కడ? అని ఎద్దేవా చేశారు. ఎస్సీలపై వివక్ష విషయంలో సిట్‌ను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని, సుమోటోగా ఎందుకు కేసు నమోదు కావడం లేదని శుక్రవారం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. సీఎం ఏజెంట్ నరేందర్‌రెడ్డి మాఫియా విచ్చలవిడిగా ఇసుక దందా చేస్తున్నదని సర్పంచ్ ఆరోపించారని, ఆమె చేసిన ఆ వ్యాఖ్యల వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. నిందితులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విజిలెన్స్ అధికారులు ఎకడున్నారు? వంగూరులో పెద్దఎత్తున పేరుకుపోయిన ఇసుక మేటలు అధికారులకు కనిపించడం లేదా? అని నిలదీశారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని పేర్కొన్నారు. వేముల వీరేశం, సీతక, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్‌రెడ్డి, కాంక్షారెడ్డి ఎకడ ఉన్నారని ప్రశ్నించారు. గజ్వేల్‌లో చేయని నేరానికి మూడు కేసులు నమోదు చేశారని ఆరోపించిన ప్రవీణ్.. ఇసుకదందాపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎందుకు అదే తరహాలో చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
26 సెప్టెంబర్ శనివారం 2026

# స్కై బ్లూ ఫ్రెండ్స్ గణనాథుని ప్రసాదానికి రూ.3.65 లక్షల పలుకు

## భక్తి.. విశ్వాసం.. వేలం: గణేశుని దివ్య ప్రసాదాన్ని కైవసం చేసుకున్న జట్రం అంబ భవాని



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 25:-**

ఇబ్రహీంపట్నంలో స్కై బ్లూ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలకు ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ఒకప్పుడు పది పది రూపాయలు చొప్పున జమ చేసుకుంటూ చిన్న గణేశుడిని ప్రతిష్ఠించిన స్కై బ్లూ ఫ్రెండ్స్.. నేడు వేలాది మంది భక్తులు దర్శించుకునే స్థాయిలో భారీగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో కొలువుదీరిన గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారి దివ్య ప్రసాదాన్ని వేలం నిర్వహించారు. ఈ వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా.. జట్రం అంబ భవాని ప్రసాదాన్ని రూ.3 లక్షల 65 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. జట్రం అంబ భవాని స్కై బ్లూ ఫ్రెండ్స్ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. భక్తి, విశ్వాసంతో గణనాథుని ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

మూడు దశాబ్దాలుగా స్కై బ్లూ ఫ్రెండ్స్ నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు.. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భక్తి, స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. చిన్నగా ప్రారంభమైన ఈ ఉత్సవాలు నేడు ఘనంగా కొనసాగడం వెనుక నిర్వాహకుల సమిష్టి కృషి, భక్తుల సహకారం ఎంతో ఉందని పలువురు పేర్కొన్నారు.

# అదనపు కట్న వేధింపులు.. వివాహిత ఆత్మహత్య



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 25:-**

ఇబ్రహీంపట్నం: అదనపు కట్నం కోసం భర్త, అత్త వేధింపులు భరించలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన వర్లోతు ఆదినారాయణ దంపతులు ఉపాధి కోసం తెలంగాణకు వచ్చి ఇబ్రహీంపట్నం మండలం శెరిగూడలో స్థిరపడ్డారు. వారికి ముగ్గురు కుమార్తెలు కాగా, రెండో కుమార్తె సునీతకు తమ స్వగ్రామానికి చెందిన నిదాన దిలీప్‌తో సుమారు ఐదేళ్ల క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్న కానుకలుగా నగదు, బంగారం, ఇతర సామగ్రిని అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివాహం అనంతరం సునీత భర్తతో కలిసి అత్తవారింట్లోనే ఉంటూ వచ్చింది. వీరికి మూడేళ్ల కుమార్తె ఉంది. అయితే ఆడబిడ్డ పుట్టిందనే కారణంతో భర్త దిలీప్, అత్త చిన్నమ్మి సునీతను శారీరకంగా, మానసికంగా వేధించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. తరచూ అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేసేవారని తెలిపారు. వారం రోజుల క్రితం కూడా సునీతను భర్త, అత్త వేధించి, చిన్నారితో కలిసి ఇంటి నుంచి బయటకు పంపించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో సునీత రైలులో శెరిగూడలోని తల్లిదండ్రుల వద్దకు చేరుకుంది. అయితే అత్త, భర్త వేధింపుల విషయాన్ని తల్లిదండ్రులకు పూర్తిగా చెప్పుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైంది.

ఈ క్రమంలో సెప్టెంబర్ 24న ఉదయం సుమారు 11 గంటల సమయంలో తల్లి ఇంట్లో స్నానం చేస్తానని చెప్పి గదిలోకి వెళ్లిన సునీత తలుపులు వేసుకుంది. అనంతరం చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటన సమయంలో మూడేళ్ల చిన్నారి అక్కడే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఇబ్రహీంపట్నం ఎస్‌హెచ్‌ఓ మహేందర్‌రెడ్డి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. వరకట్న వేధింపుల కోణంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు దర్యాప్తు చేపట్టారు.

# మాసబ్ చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఎమ్మెల్యే పరిశీలన



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 25:-**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం: ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మాసబ్ చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శుక్రవారం పరిశీలించారు. డీసీ సత్యనారాయణతో కలిసి చెరువును సందర్శించిన ఎమ్మెల్యే.. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఇప్పటివరకు మాసబ్ చెరువులో సుమారు 2,300 గణేష్ విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. మరో 1,000 నుంచి 1,500 వరకు విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా పోలీస్, అగ్నిమాపక, వైద్య, ఇతర శాఖల సమన్వయంతో చేపట్టిన భద్రతా చర్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. చెరువు వద్ద భక్తుల రాకపోకలు, భద్రత, అత్యవసర సేవల అందుబాటుపై అధికారులతో చర్చించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన విగ్రహాల నిమజ్జనం కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీన్‌దయాళ్‌కు ఘన నివాళి

## - అంత్యోదయ స్ఫూర్తితో సమాజ సేవకు పునరంకితం కావాలి




**వరంగల్, సెప్టెంబర్ 25, హైదరాబాద్ ఎస్టేట్:**

భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త, ఏకాత్మ మానవతావాద ప్రవక్త పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలోని చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలనే అంత్యోదయ సంకల్పాన్ని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలంగా ప్రతిపాదించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం, ప్రతిపాదించిన సిద్ధాంతాలు దేశ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు దిశానిర్దేశం చేశాయని అన్నారు. దేశ సమగ్రత, పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యకర్తలు ఆయన ఆశయాలను ఆచరణలో పెడుతూ పార్టీ బలోపేతంతోపాటు సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాది తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి పొనగోటి వెంకట్రావు, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, ప్రచార కార్యదర్శి అంకాల జనార్దన్, సీనియర్ నాయకులు త్రిలోకేశ్వర్, మాచర్ల దీనదయాళ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శ



భూపాలపల్లి: భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల, టేకుమట్ల, రేగొండ మండలాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయా గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

చిట్యాల మండలంలోని జడలపేట గ్రామానికి చెందిన కీ.శే. ఒడ్డుల కొమురారెడ్డి కుటుంబ సభ్యులను, చల్లగరిగ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి మాతృమూర్తి కీ.శే. కొంకాల రాధమ్మ కుటుంబ సభ్యులను గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. టేకుమట్ల మండలంలో టేకుమట్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కీ.శే. దాసరి రాజయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన కీ.శే. కోలుగూరి ఈశ్వరమ్మ పార్థివదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. టేకుమట్లకు చెందిన కీ.శే. తిప్పనవేణి భద్రమ్మ కుటుంబ సభ్యులను, రామకిష్టాపూర్ (వి) గ్రామానికి చెందిన కీ.శే. లద్దనూరి సమ్మక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమన్‌పల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన హోంగార్డు కీ.శే. గుర్రపు రాజు గౌడ్ కుటుంబ సభ్యులను, సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కీ.శే. కందుల కొమురమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామానికి చెందిన కీ.శే. కావటి రజిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన కీ.శే. మోతుకూరి రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులు

## - రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

## : పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్




**వరంగల్, సెప్టెంబర్ 25, హైదరాబాద్ ఎస్టేట్:**

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్ధమవుతున్న వరంగల్ జిల్లా జూనియర్ బాలుర జట్టుకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ క్రీడా దుస్తులు అందించారు. అశోక్‌నగర్ సైనిక్ స్కూల్‌లో పది రోజులుగా కొనసాగుతున్న శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. అక్టోబర్ 1 నుంచి 4 వరకు వేములవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని, జిల్లాలో కబడ్డీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ.. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో వరంగల్ జిల్లాకు పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ కబడ్డీ అభివృద్ధికి అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. సైనిక్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అనూష, సైనిక్ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాయిల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి ముఖర్జీ, సహాయ కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సైనిక్ స్కూల్ లెఫ్టినెంట్ కల్నల్ కిరణ్, ఉపాధ్యాయులు మహేష్, తిరుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతాలాపన

## - 150 ఏళ్ల సందర్భంగా పూర్తి గీతాన్ని ఆలపించిన విద్యార్థులు



**గీసుగొండ, సెప్టెంబర్ 25, హైదరాబాద్ ఎస్టేట్:**

వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులు పూర్తి గీతాన్ని ఆలపించారు. అనంతరం వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కరాచారి, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ. 1.25 లక్షలు పలికిన కుద్బిగూడ గణనాథుడి లడ్డూ

## - పోటీపడి దక్కించుకున్న అన్నపూర్ణ హోటల్ యజమాని కుమారస్వామి

## - లడ్డూ ప్రసాదాన్ని అందజేసిన మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్





కాచిగూడ, సెప్టెంబర్ 25:

కాచిగూడ డివిజన్ పరిధిలోని కుద్బిగూడలో వినాయక చవితి నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నవ్య కళా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడి మండపం వద్ద శుక్రవారం సాయంత్రం నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లడ్డూ వేలం పాటను ప్రారంభించారు. భక్తుల పోటాపోటీ నడుమ సాగిన ఈ వేలంలో అన్నపూర్ణ హోటల్ (తెలంగాణ రుచులు) అధినేత కుమారస్వామి అత్యధికంగా రూ. 1,25,000 (ఒక లక్షా పాతిక వేల రూపాయలు) పలికి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్ వేలంలో గెలుపొందిన కుమారస్వామికి శాలువా కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన యువత, అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో అడ్వకేట్ గోవింద్, ప్రముఖులు సంజయ్ బద్రినారాయణ, ఆర్. సంతోష్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులతో పాటు స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
26 సెప్టెంబర్ శనివారం 2026

# వరంగల్ లో సంప్రదాయ వస్త్ర సోయగం ఇండియన్ సిల్క్ గ్యాలరీ...



## - ముఖ్య అతిథిగా హాజరై గ్యాలరీని ప్రారంభించిన కూడా చైర్మన్ గుండు సుధారాణి..
## - 14 రాష్ట్రాల హస్తకళాకారుల అత్యద్భుత డిజైన్లకు వేదిక...
## - ఈ నెల 24 th నుంచి 28 th సెప్టెంబర్ వరకు 5 రోజులు అందుబాటులో...
## - వరంగల్ ఉమ్మడి జిల్లా వస్త్ర ప్రియులు ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలి...

**హనుమకొండ బ్యూరో, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ సెప్టెంబర్ 24:**

భారతీయ వస్త్ర సంప్రదాయం, కళాత్మకతకు ప్రతీకగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిలుస్తుందని.. 14 రాష్ట్రాల హస్తకళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుతమైన డిజైన్లకు ఇది సరైన వేదిక అని శ్రీమతి గుండు సుధారాణి, కూడాచైర్మన్ అన్నారు. అలకానంద కన్వెన్షన్ సెంటర్, హంటర్ రోడ్, హన్మకొండ లో ఏర్పాటుచేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పోను శ్రీమతి గుండు సుధారాణి, కూడాచైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ చేనేత, పట్టు వస్త్ర సంపదకు పుట్టినిల్లుగా నిలిచిందని.. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన కాటన్, పట్టు వస్త్ర సంప్రదాల విశిష్టత ఉండటం భారతీయ నేత కళాకారుల అపూర్వ నైపుణ్యానికి, మన సంస్కృతి వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి చీర వెనుక నేతన్నల శ్రమ, కళాత్మకత, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం దాగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉప్పాడ, ధర్మవరం పట్టు చీరలు, తమిళనాడులోని కాంచీపురం పట్టు, కర్ణాటకలోని మైసూర్ సిల్క్, తెలంగాణలోని గద్వాల్, పోచంపల్లి ఇక్కత్, పశ్చిమ బెంగాల్‌లోని బాలుచరి, తాంతి సిల్క్, ఒడిశాలోని సంభల్పురి ఇక్కత్, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి బెనారసీ సిల్క్ వంటి దేశంలోని ప్రసిద్ధ చేనేత, పట్టు వస్త్రాలు భారతీయ నేత కళా వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. ఈ అరుదైన, నాణ్యమైన వస్త్రాలను ఒకే వేదికపై నగరవాసులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధృవీకరించిన సిల్క్ మార్క్ కలిగిన ఉత్పత్తులను మాత్రమే ప్రదర్శనలో విక్రయించడం వినియోగదారులకు నాణ్యతపై మరింత విశ్వాసాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లకుండానే భారతీయ పట్టు, చేనేత వైవిధ్యాన్ని ఒకేచోట వీక్షించి, తమకు నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసేందుకు ఈ ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో చక్కటి అవకాశాన్ని కల్పిస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ,కూడాచైర్మన్,శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు.
ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఈ నెల 24వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు 5 రోజుల పాటు అలరిస్తుందని ఎక్స్‌పో నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. చందేరి, మహేశ్వరి, కోట, రాజ్‌కోట్ పటోలా.. ఇలా వివిధ ప్రాంతాల ప్రత్యేక డిజైన్ల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ప్రజలకు అందుబాటులో ఉంటుందని, కుటుంబ సమేతంగా వచ్చి భారతీయ చేనేత, పట్టు వస్త్రాల వైవిధ్యాన్ని వీక్షించి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలకు అనువైన పట్టు చీరలు, చేనేత వస్త్రాలు, డ్రెస్సు మెటీరియల్స్, తదితర ఉత్పత్తులు విస్తృతంగా ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అన్ని వస్త్రాలను నేరుగా నేత కళాకారులు, సహకార సంఘాలు, ప్రామాణిక తయారీదారులే ప్రదర్శిస్తుండటం వల్ల నాణ్యతతో పాటు సరసమైన ధరల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వినియోగదారులు స్వచ్ఛమైన పట్టు వస్త్రాలను నమ్మకంగా కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు,మరియు వ×జూశీ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర వికాసానికి సమన్వయ కృషి

## - తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు..

## ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, హైదరాబాద్ ఎస్టేట్:**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన పేరెంట్స్‌టీచర్స్ సమావేశంలో అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విద్యా, మానసిక, శారీరక వికాసంతోపాటు నైతిక విలువలు, సహపాఠ్య కార్యక్రమాల్లోనూ వారిని ప్రోత్సహించాలని చర్చించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అవలంబిస్తూ, విద్యతోపాటు సృజనాత్మకత, సహపాఠ్య కార్యక్రమాలను అభివృద్ధి చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. పిల్లల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఏ. కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల తరపున నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పిల్లల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవభావం పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని పేర్కొన్నారు. పాఠశాలలో బోధనతోపాటు ఇంటి వద్ద కూడా పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఉపాధ్యాయులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమకొండ వడ్డేపల్లి లో భారీ అగ్ని ప్రమాదం

## అగ్నికి ఆహుతి అయిన సరస్వతి ఎంటర్ప్రైజెస్
## సుమారు నాలుగు కోట్ల ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

హనుమకొండ జిల్లాలో వడ్డేపల్లి జవహర్ నగర్ క్రాస్ వద్ద భూక్య బద్రు నాయక్ కు సంబంధించిన సరస్వతి ఎంటర్ప్రైజెస్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి అగ్ని పొరలు బయటికి వచ్చి ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు.వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది అధికారి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి నుంచి ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులో తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.విషయం తెలుసుకున్న సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపులో వచ్చేలా చేస్తున్నారు.దాదాపు నాలుగు కోట్ల ఆస్తినట్టం జరిగినట్టు అంచనా సామాన్య గిరిజన కుటుంబం నుంచి మారుమూల తండా నుంచి వచ్చిన భూక్య బద్రు నాయక్ గారి వ్యాపారం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు అందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ నేత ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నేత రాజు నాయక్ వెంటనే చేరుకుని ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ విచారణ చేసి తక్షణమే ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ బద్రునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

## బి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్**





ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు కోరారు.
సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ గారి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్య గారితో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉంటూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని అన్నారు.

అధికారంలో ఉన్న సమయంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తోందని అన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలు హామీలతో పట్టభద్రులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అయితే పట్టభద్రులు గత పాలనను దృష్టిలో ఉంచుకుని తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యువజన కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని శివచరణ్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ఎన్నికల వరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టిపిసిసి సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్య రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు జావేద్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా అనంత చతుర్దశి వేడుకలు






**హైదరాబాద్, సెప్టెంబర్ 25:**
అనంత చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నివాసంలో గణపతి నవరాత్రోత్సవాల ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆయన గణనాథుడికి ఘనంగా మహామంగళహారతి నిర్వహించారు.అనంతరం ఆధ్యాత్మిక వాతావరణంలో లార్డ్ గణేశుడి నిమజ్జన ఊరేగింపు వైభవోపేతంగా సాగింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొని "గణపతి బప్పా మోరియా.. మంగళ్ మూర్తి మోరియా" అంటూ చేసిన నామస్మరణలతో పరిసరాలు మార్మోగాయి. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు, సకల జనులకు సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తూ భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలికారు.
ఈ కార్యక్రమంలో నీలేశ్, నరేశ్, కొండల్ రెడ్డిలతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కాలనీవాసులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐక్యత, భక్తిభావాల కలబోతగా సాగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# మాధవ్ నగర్‌లో గణేశుడి లడ్డూ రూ.2.60 లక్షలు

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 25**
మాధవ్ నగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని గణనాథుడిని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంలో సురసాని గోవర్ధన్ రెడ్డి, స్వరూప, గౌతమ్ రెడ్డి, సృజనా రెడ్డి కుటుంబ సభ్యులు రూ.2.60 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్ మాధవ్, లింగాల మాధవ్ గౌడ్, ముత్యాలు, బి.ఏ. ప్రకాష్ రెడ్డి, భోగి రెడ్డి, అంజిరెడ్డి, భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, మల్లికార్జున్ తదితరులు,



కాలనీవాసులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# మన్సూరాబాద్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్





మురికి నీటిలో గణేశ విగ్రహాలను నిమజ్జనం చేయకూడదనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి ఆలోచన మేరకు మన్సూరాబాద్‌లో ప్రత్యేకంగా నీటి కుంటను ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గారు ఏర్పాటు చేయడం జరిగింది. బోర్ల ద్వారా కుంటలోకి నీటిని సరఫరా చేయడంతో నిమజ్జన సమయంలో నీరు కలుషితం కాకుండా, పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఈ కుంట ఉపయోగపడుతోంది. మన్సూరాబాద్ తో పాటు నియోజక వర్గంలో ఇతర ప్రాంతాల్లో కూడా ఈ కుంటలను ఏర్పాటు చేశారు.ప్రతి ఏడాది ఈ కుంటలో వేలాది గణేశ విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేస్తుండటంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి, జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

మీ
పోచబోయిన జగదీశ్ యాదవ్
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు
ఉద్యమకారుడు
ఎల్బీనగర్ నియోజకవర్గం

# నవంబర్‌లో విశాఖ సదస్సు.. దేశ, విదేశాల్లో ఏపీ ప్రభుత్వ రోడ్‌షోలు.. సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం




రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు–2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు.

ఎంఎస్ఎంఈలకు పెద్దపీట.. వినూత్న కార్యక్రమాలు ఈసారి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందులో భాగంగా, భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలోని 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో 'ఎంఎస్ఎంఈ షోకేస్' ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శించాలని, స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చేందుకు 'షార్క్ ట్యాంక్' తరహా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని వినూత్న సూచన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఈ ప్రాంతీయ సదస్సులకు అనుసంధానించాలని చెప్పారు.

విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక స్ఫూర్తిని నింపేందుకు 7వ తరగతి నుంచే పాఠ్యాంశాల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను చేర్చాలని, 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని ఆదేశించారు.

పాత ఒప్పందాల వేగవంతంపై దృష్టి
సమీక్ష సందర్భంగా, గతంలో కుదిరిన ఒప్పందాలను (ఎంవోయూ) వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడంపై సీఎం ప్రధానంగా దృష్టి సారించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు వివరించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్వర్ట్ అయ్యాయని, 247 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్) తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని, కన్వర్ట్ అయిన వాటిలో 75 శాతం ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా పనిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ ఖరారు
రాష్ట్రంలోని ఐదు నగరాల్లో అక్టోబర్ 7 నుంచి 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు జరగనున్నాయి.
అక్టోబర్ 7 (విశాఖపట్నం): ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా, మెడ్‌టెక్.
అక్టోబర్ 12 (కాకినాడ): మారిటైమ్, షిప్ బిల్డింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వా ఎగుమతులు.
అక్టోబర్ 16 (గుంటూరు): గవర్నెన్స్, రాజధాని నిర్మాణం, క్వాంటం వ్యాలీ, అర్బన్ ఇన్‌ఫ్రా.
అక్టోబర్ 23 (అనంతపురం): ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం.
అక్టోబర్ 26 (తిరుపతి): టూరిజం, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ.

ఈ ప్రాంతీయ సదస్సుల్లోనే చాలా వరకు ఎంవోయూలు పూర్తవుతాయని, ప్రధాన సదస్సులో మాత్రం కీలక ప్రాజెక్టులు, ఉన్నత స్థాయి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రచారం.. భారీగా రోడ్‌షోలు
'ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సుకు అంతర్జాతీయంగా ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దేశీయంగా చెన్నై, బెంగళూరులో రోడ్‌షోలు పూర్తి కాగా, త్వరలో అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబైలో నిర్వహించనున్నారు. సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌లలో అంతర్జాతీయ రోడ్‌షోలు పూర్తయ్యాయి. స్వీడన్, జపాన్, చైనాలోనూ త్వరలో జరగనున్నాయి. ఈ సదస్సుకు 11 మంది అంతర్జాతీయ మంత్రులు, 21 దేశాల ప్రతినిధులు ఇప్పటికే తమ షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. అక్టోబర్ 8న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

మరోవైపు, కాపులుప్పాడలో నిర్మించే కన్వెన్షన్ సెంటర్‌ను బహుళ ప్రయోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలని, రాజమండ్రిలోని సెంటర్‌ను గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు.

# గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో నారా లోకేశ్ భేటీ.. రెండు రాష్ట్రాల మధ్య 'కోస్ట్ టు కోస్ట్' కారిడార్






ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు తీరప్రాంత రాష్ట్రాల పరస్పర సహకారంతో దేశాభివృద్ధికి దోహదపడే పలు కీలక ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి ముందుంచారు. ముఖ్యంగా, గుజరాత్ పశ్చిమ తీరాన్ని, ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని కలుపుతూ 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటు ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు.

ఈ భేటీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక ప్రగతిలో కీలకమైన తీరప్రాంత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, గుజరాత్ ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. తూర్పు తీరానికి గేట్‌వేగా ఉన్న ఏపీ, పశ్చిమ తీరంలో కీలకంగా ఉన్న గుజరాత్ సమన్వయంతో పనిచేస్తే సముద్ర, పోర్టుల ఆధారిత పరిశ్రమలు గణనీయమైన వృద్ధిని సాధిస్తాయని వివరించారు. గుజరాత్ మోడల్ స్ఫూర్తితోనే ఏపీలో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట వంటి నాన్–మేజర్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పోర్టుల ఆధారిత పారిశ్రామికీకరణ, ప్రైవేట్ పోర్టుల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను పంచుకునేందుకు 'కోస్ట్ టు కోస్ట్' లాజిస్టిక్స్, వాణిజ్య కారిడార్ ఎంతో ఉపకరిస్తుందని ప్రతిపాదించారు.

గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ (+×ఖీ జ౯ఎ) ఫ్రేమ్‌వర్క్‌ను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనిని ఆదర్శంగా తీసుకుని, ఏపీలోని విశాఖపట్నం, అమరావతి ప్రాంతాల్లో ఆధునిక బిజినెస్ డిస్ట్రిక్ట్‌లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గిఫ్ట్ సిటీలో అమలు చేస్తున్న సింగిల్–విండో క్లియరెన్స్, డెవలపర్లకు ఇచ్చే ప్రోత్సాహకాలపై తమకు అవగాహన కల్పించి, సాంకేతిక సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీకండక్టర్, గ్రీన్ హైడ్రోజన్ (కాకినాడ హబ్), ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల (కొప్పర్తి, ఓర్వకల్లు) ఏర్పాటు ద్వారా పారిశ్రామిక సప్లయ్ చైన్‌ను పటిష్టం చేస్తున్నామని సీఎంకు వివరించారు.

అదేవిధంగా, అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ పున్నమి ఘాట్‌లో జరగనున్న 'విజయవాడ ఉత్సవ్'కు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు కూడా రావాలని కోరారు. గుజరాత్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పం ఉందని, ఇందుకు అవసరమైన భూమిని కేటాయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ వెంట రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ కూడా ఉన్నారు..

# పవన్ కల్యాణ్‌తో వంగవీటి రాధాకృష్ణ ఆత్మీయ భేటీ



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ భేటీ అయ్యారు. మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఈ సమావేశం జరిగింది. ఇది మర్యాదపూర్వక భేటీ అని, ఇరువురి మధ్య ఆత్మీయ వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిసింది.సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహబంధం నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా గతంలో ప్రజారాజ్యం పార్టీలో కలిసి పనిచేసిన రోజులను, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కలిసి ప్రచారం నిర్వహించిన క్షణాలను ఇరువురూ గుర్తుచేసుకున్నారు.ఈ సమావేశంలో సమకాలీన రాజకీయ పరిస్థితులు, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ తన శాఖల్లో చేపడుతున్న సంస్కరణలు, తీసుకొస్తున్న మార్పులను వంగవీటి రాధా ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ భేటీ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# టోరెంట్, వెల్ స్పన్, ఆస్ట్రల్..

## అహ్మదాబాద్‌లో రెండో రోజు కూడా నారా లోకేశ్ బిజీబిజీ



ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేసి, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. లోకేశ్ ప్రతిపాదనలపై కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**క్లీన్ ఎనర్జీలో ఏపీని ఎంచుకోండి: టోరెంట్ గ్రూప్‌తో లోకేశ్**
ఫార్మా, పవర్ రంగాల్లో అగ్రగామిగా ఉన్న టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, ఇతర డైరక్టర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ, ఇంటర్మీడియట్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని కోరారు. ముఖ్యంగా, పునరుత్పాదక ఇంధన రంగంలో టోరెంట్ గ్రూప్ ప్రణాళికలను ప్రస్తావిస్తూ.. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఏపీ అనువైనదని తెలిపారు. పంప్డ్–స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీర్ మెహతా స్పందిస్తూ.. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే తమ లక్ష్యమని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పక పరిశీలిస్తామని చెప్పారు.

**కాకినాడలో ఇండస్ట్రియల్ పార్క్: వెల్ స్పన్ గ్రూప్‌కు ప్రతిపాదన**
టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాల రంగంలో ప్రసిద్ధిగాంచిన వెల్ స్పన్ వరల్డ్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. గతంలో దావోస్‌లో సీఎం చంద్రబాబుతో జరిగిన చర్చల పురోగతిని సమీక్షించారు. విశాఖపట్నంలో వెల్స్‌పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, పైపుల తయారీ, గ్రీన్ అమ్మోనియా యూనిట్లతో కూడిన ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నితిన్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కర్నూలు, కడపలో తమ సంస్థ 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్వహిస్తోందని, తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

**నెల్లూరులో ఆయిల్ రిఫైనరీలు: గోకుల్ ఆగ్రోతో చర్చలు**
వంట నూనెల తయారీలో పేరొందిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఇప్పటికే ఉన్న ప్లాంట్‌కు అదనంగా పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై కనుభాయ్ ఠక్కర్ స్పందిస్తూ.. కృష్ణపట్నంలో తమ ప్లాంట్ 2024 నుంచి ఉత్పత్తి ప్రారంభించిందని, దక్షిణాది మార్కెట్ల కోసం విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**విశాఖలో టైర్ల తయారీ యూనిట్: చిరిపాల్ గ్రూప్‌కు ఆహ్వానం**
టెక్స్‌టైల్స్, కెమికల్స్ రంగాల్లోని చిరిపాల్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ బ్రిజ్ మోహన్ చిరిపాల్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖపట్నం కనెక్టివిటీ, మౌలిక వసతులను వివరిస్తూ.. అక్కడ గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై బ్రిజ్ మోహన్ చిరిపాల్ స్పందిస్తూ.. ప్రస్తుతం తమకు పలు రాష్ట్రాల్లో తయారీ యూనిట్లు ఉన్నాయని, టైర్ల తయారీకి సంబంధించి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని అన్నారు.

**డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి: ఎస్టీ టెలీమీడియాతో లోకేశ్**
డేటా సెంటర్ల దిగ్గజం ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. దీనిపై గౌతమ్ జెనా స్పందిస్తూ.. తమ సంస్థ కార్యకలాపాలను వివరించి, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు.

**విశాఖలో ప్రీ ఫ్యాబ్ కేంద్రం: ఈప్యాక్ గ్రూప్‌తో భేటీ**
ప్రీ ఫ్యాబ్ నిర్మాణ రంగంలో పేరొందిన ఈప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో లోకేశ్ సమావేశమయ్యారు. డేటా సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రీ ఫ్యాబ్ నిర్మాణ కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కోరారు. భజరంగ్ బోత్రా మాట్లాడుతూ.. ఇప్పటికే శ్రీసిటీలో తమకు తయారీ యూనిట్లు ఉన్నాయని, విశాఖ ప్రతిపాదనను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

**పైపుల తయారీ కేంద్రం ఏర్పాటు చేయండి: ఆస్ట్రల్ పైప్స్‌తో సమావేశం**
పైపుల తయారీలో అగ్రగామిగా ఉన్న ఆస్ట్రల్ పైప్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అల్కేష్ పంచల్‌తో మంత్రి లోకేష్ చర్చలు జరిపారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, కాకినాడ లేదా అనకాపల్లిలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అల్కేష్ పంచల్ స్పందిస్తూ.. తమకు దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్ ఉందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# బ్లాక్ అండ్ బోల్డ్ లుక్‌లో రాశీ ఖన్నా..



టాలీవుడ్ అందాల భామ రాశీ ఖన్నా తన గ్లామర్‌తో, నటనతో సోషల్ మీడియాలో నిత్యం హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పోస్ట్ చేసిన గ్లామరస్ ఫోటోషూట్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. 'ఆఫ్టర్ అవర్స్' అంటూ ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ పిక్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. మినిమలిస్ట్, కాంటెంపరరీ మోడరన్ లుక్‌లో రాశీ ఖన్నా ఇచ్చిన కిల్లింగ్ ఫోజులు ఇప్పుడు కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. విశేషాలు చూద్దాం.. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతున్న రాశీ: తాజా ఫోటోషూట్ కోసం రాశీ ఖన్నా ఒక విభిన్నమైన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్‌ను ఎంచుకుంది. షీర్ ప్యానెల్స్ డిజైన్‌తో ఉన్న హాల్టర్ నెక్ బాడీసూట్, దానికి తగ్గట్టుగా హై-వేస్టెడ్ ట్రౌజర్స్ ధరించి స్టైలిష్‌గా మెరిసిపోయింది. ఇక ఫిట్‌గా ఉండే ఈ డ్రెస్సులో ఆమె గ్లామర్ మరింత ఎలివేట్ అవుతోంది. ఈ సింపుల్ అండ్ క్లాసీ లుక్ ఆమె అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. స్టైలింగ్ వెనుక పెద్ద టీమ్: ఈ అదిరిపోయే స్టైలిష్ లుక్‌ను సెలబ్రిటీ స్టైలిస్ట్ షీఫా జిలానీ చాలా పర్‌ఫెక్ట్‌గా క్యూరేట్ చేశారు. రాశీ ఖన్నాకు సూట్ అయ్యేలా హెయిర్, మేకప్‌ను సారా సాయా మరియు సంజన జి అందించగా, ప్రముఖ ఫొటోగ్రాఫర్ అమన్ అగోషే తన కెమెరాతో ఈ అందమైన పిక్స్‌ను క్యాప్చర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. చూశ్రీంశీ =ఘు౹ం – మైత్రి మొదటి బాకీ.. బోయపాటిదే! చూ౹ంజవతీఅంవఎవత్ తెలుగులో వరుస క్రేజీ ప్రాజెక్టులు: గ్లామర్‌తోనే కాకుండా నటనతో కూడా రాశీ ఖన్నా బాక్సాఫీస్ వద్ద మంచి హిట్లు అందుకుంటోంది. గత ఏడాది సిద్ధూ జొన్నలగడ్డ సరసన నటించిన 'తెలుసు కదా' రొమాంటిక్ డ్రామాతో పాటు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన భారీ యాక్షన్ మూవీలో కీలక పాత్ర పోషించి మెప్పించింది. ఇక తెలుగులో అగ్ర కథానాయకుల సరసన నటిస్తూ తన మార్కెట్‌ను పెంచుకుంటోంది. తమిళంలోనూ బిజీ బిజీ: తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ రాశీ ఖన్నాకు మంచి డిమాండ్ ఉంది. సూపర్ స్టార్ రజనీకాంత్‌తో కలిసి అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో కమల్ హాసన్ నిర్మిస్తున్న 'ధర్మన్' మూవీలో నటిస్తోంది. అలాగే సిద్ధార్థ్ సరసన 'రౌడీ & కో' చిత్రంలోనూ, ఆర్. మాధవన్‌తో కలిసి 'బ్రిడ్జ్' అనే టైమ్ ట్రావెల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లోనూ నటిస్తూ పాన్ ఇండియా స్థాయిలో మెరిసిపోతోంది. గ్లామరస్ ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయడం మాత్రమే కాదు, పాత్రల ఎంపికలోనూ రాశీ ఖన్నా వైవిధ్యం చూపిస్తోంది. అన్ని భాషల్లోనూ చేతినిండా సినిమాలతో దూసుకుపోతున్న ఈ భామ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# 'పుష్ప 2', 'ధురంధర్' చిత్రాలను దాటేసిన 'హనుమాన్ అంశ్'!



బాలీవుడ్‌లో 'హనుమాన్ అంశ్' అనే చిన్న చిత్రం సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన ఐదో వారాంతంలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా సరికొత్త ఆల్‌టైమ్ రికార్డును నెలకొల్పింది. ఈ క్రమంలో 'పుష్ప 2' (హిందీ), 'ధురంధర్' వంటి భారీ చిత్రాలను సైతం వెనక్కి నెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం ఆధారంగా విశాల్ చతుర్వేది దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 7న విడుదలైన ఈ చిత్రం, తొలి రెండు వారాలు సాధారణ వసూళ్లతోనే సరిపెట్టుకుంది. అయితే, మూడో వారం నుంచి సానుకూలమైన 'మౌత్ టాక్' లభించడంతో కలెక్షన్ల వర్షం కురిపించింది. ఫలితంగా కేవలం 31 రోజుల్లోనే ఈ చిత్రం రూ. 100 కోట్ల మైలురాయిని అధిగమించింది. తాజాగా, సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు సాగిన ఐదో వారాంతంలో ఈ చిత్రం ఏకంగా రూ. 45.60 కోట్లు రాబట్టింది. ఇప్పటివరకు ఐదో వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో 'ధురంధర్' పార్ట్ 1 (రూ. 35.80 కోట్లు), 'పుష్ప 2' హిందీ వెర్షన్ (రూ. 14 కోట్లు) ఉన్నాయి. వాటన్నింటి రికార్డులను 'హనుమాన్ అంశ్' తుడిచిపెట్టేసింది. ఈ అరుదైన ఫీట్‌తో బాలీవుడ్ వాణిజ్య విశ్లేషకులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఐదో వారాంతపు వసూళ్లలో దీనిని నంబర్ వన్ చిత్రంగా వారు పేర్కొంటున్నారు. కాగా, ఈ సినిమాను సెప్టెంబర్ 11న ఓవర్సీస్‌లో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# యాక్షన్‌లో ఇరుక్కున్న కార్తికి.. మళ్లీ లవర్ బాయ్ రూట్!



: కార్తి పేరు వినగానే ఇప్పుడు యాక్షన్ సినిమాలే ఎక్కువగా గుర్తుకొస్తున్నాయి. ఖాకీ, ఖైదీ, సర్దార్ తర్వాత ఇప్పుడు సర్దార్ 2తో కూడా అదే జోన్‌లో వస్తున్నాడు. అయితే ఆయన తర్వాతి తెలుగు సినిమా మాత్రం పూర్తిగా మరో రూట్లో వెళ్లబోతోంది. ఆవారాలో తెలుగు ప్రేక్షకులు చూసిన కార్తిని మళ్లీ గుర్తు చేస్తామని నిర్మాత నాగవంశీ ఇటీవల సర్దార్ 2 ఈవెంట్ లో చెప్పాడు. తెలుగులో కార్తికి మంచి గుర్తింపు తెచ్చిన సినిమాల్లో ఆవారాకు ప్రత్యేకమైన స్థానం ఉంది. తమన్నాతో కలిసి చేసిన ఆ రోడ్ లవ్ స్టోరీ, యువన్ శంకర్ రాజా పాటలు, కార్తి లుక్ అప్పట్లో యూత్‌కు బాగా చేరాయి. తమిళంలో పైయ్యాగా వచ్చిన ఈ సినిమా తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. కార్తిని యాక్షన్ హీరోగా కాకుండా చాలా క్యాజువల్‌గా, ప్రేమలో పడిన యువకుడిగా చూసిన సినిమా అది. ఆ తర్వాత కార్తి కెరీర్‌లో జోనర్లు మారుతూ వచ్చాయి. ఖాకీలో పోలీస్ ఆఫీసర్‌గా, ఖైదీలో జైలు నుంచి బయటకు వచ్చిన వ్యక్తిగా, సర్దార్‌లో స్పైగా కనిపించాడు. ఈ సినిమాలు తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చాయి. మధ్యలో వేరే కథలు చేసినా, ఇటీవలి కాలంలో కార్తి పేరు చెప్పగానే యాక్షన్, సీరియస్ పాత్రలే ముందుగా గుర్తొచ్చే పరిస్థితి వచ్చింది. అందుకే నాగవంశీ ఆవారా పేరును ప్రత్యేకంగా తీసుకురావడం ఇక్కడ ఇంట్రెస్టింగ్. అప్పట్లో తెలుగు ప్రేక్షకులు ఇష్టపడిన స్టైలిష్ కార్తిని మళ్లీ చూపిస్తామని ఆయన చెప్పారు. అయితే అప్పటి కార్తిని అలాగే కాపీ చేయడం ఇప్పుడు సాధ్యం కాదు. కార్తి వయసు, కెరీర్, ఇమేజ్ అన్నీ మారాయి. కాబట్టి ఇప్పుడు ఆయనకు సరిపోయే లవర్ బాయ్ పాత్రను కొత్తగా డిజైన్ చేయాల్సి ఉంటుంది. ఈ సినిమాను మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించబోతున్నాడు. కార్తిని లవర్ బాయ్‌గా చూపించడంతో పాటు చిన్న సూపర్ హీరో ఎలిమెంట్ కూడా ఉంటుందని నాగవంశీ చెప్పాడు. అంటే ఇది రెగ్యులర్ ప్రేమకథగా ఉండబోదు. యూత్ కామెడీతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్ ఇప్పుడు కార్తి కోసం రొమాన్స్, కామెడీ, ఫాంటసీని ఒకే కథలో కలపబోతున్నాడు. ఆవారా వచ్చినప్పుడు కార్తి కెరీర్ మొదటి దశలో ఉన్నాడు. ఇప్పుడు ఆయనకు యాక్షన్ హీరోగా, నటుడిగా వేరే గుర్తింపు ఉంది. ఈ మధ్య ఎక్కువగా సీరియస్ పాత్రల్లో చూసిన కార్తిని మళ్లీ సరదాగా, స్టైలిష్‌గా చూపించే అవకాశం ఈ సినిమాతో దొరుకుతోంది. పైగా చిన్న సూపర్ హీరో టచ్ కూడా ఉంటుందని ముందే చెప్పేశారు కాబట్టి, కళ్యాణ్ శంకర్ కార్తి కోసం ఎలాంటి క్యారెక్టర్ ను డిజైన్ చేస్తాడో చూడాలి.

# ఫ్లోరల్ వైబ్స్‌లో మృణాళ్ ఠాకూర్..
# క్లాసీ లుక్ అదుర్స్!



టాలీవుడ్ లో 'సీతారామం' లో సీతగా నటించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాళ్ ఠాకూర్, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలతో నెటిజన్లను కట్టిపడేస్తోంది. జిమ్మెర్‌మాన్ డిజైనర్ ఫ్లోరల్ డ్రెస్‌లో దేవకన్యలా మెరిసిపోతూ ఆమె ఇచ్చిన పోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. చిరునవ్వుతో, చందమామలాంటి అందంతో మెరిసిపోతున్న మృణాళ్‌ను చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల్లో వైరల్ అయిన ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. జిమ్మెర్‌మాన్ మ్యాక్సీ డ్రెస్‌లో రాయల్ లుక్ : తాజా ఫోటోషూట్ కోసం మృణాళ్ ఠాకూర్ 'జిమ్మెర్‌మాన్' బ్రాండ్‌కు చెందిన 'డేలైట్ టైర్డ్ మ్యాక్సీ డ్రెస్'ను ఎంచుకుంది. ఫ్లోరల్ డిజైన్, నూడుల్ స్ట్రాప్స్, లేస్ అప్ ఫిట్టెడ్ బోడిస్‌తో ఉన్న ఈ మల్టీ లేయర్డ్ అవుట్‌ఫిట్ ఆమెకు రాయల్ అండ్ రోమాంటిక్ వైబ్‌ను తెచ్చిపెట్టింది. ఇక మూడు వరుసల ప్లీటెడ్ టైర్స్, ఎంబ్రాయిడరీ లేస్ ట్రిమ్స్ ఈ డ్రెస్సింగ్‌కు మరింత గ్రాండ్ లుక్‌ని ఇచ్చాయి. స్టైలిష్ యాక్సెసరీస్ అండ్ డ్రీమీ క్యాప్షన్: ఈ లగ్జరీ అవుట్‌ఫిట్‌కు జతగా 'ఆక్వాజురా' బ్రాండ్ హై హీల్స్, 'బ్లూమ్' నుంచి ప్రత్యేకమైన సీషెల్ చార్మ్ నెక్లేస్ ధరించి ఎంతో స్టైలిష్‌గా కనిపించింది. వదులైన అలల జుట్టు, సహజమైన గ్లోయింగ్ మేకప్‌తో వెలుతురులో మెరిసిపోతున్న పిక్స్‌ను షేర్ చేస్తూ "డ్రెస్ తిప్పుతూ.. హృదయం నవ్వుతూ.. సంతోషం అంటే ఇదేనేమో!" అంటూ లవ్లీ క్యాప్షన్ ఇచ్చింది. ఫ్యాన్స్ ఫిదా.. కామెంట్ల వర్షం : ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు, అభిమానులు కామెంట్ల రూపంలో మృణాళ్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. "సూపర్ లుక్", "నీ అందమైన నవ్వు నీ పర్సనాలిటీని మరింత పర్‌ఫెక్ట్‌గా మార్చింది" అంటూ కామెంట్ బాక్స్‌ను నింపేస్తున్నారు. సాఫ్ట్ గర్ల్ ఎరా వైబ్స్‌తో ఉన్న ఈ పిక్స్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. 'సీతారామం' నుంచి 'డెకాయిట్' వరకు కెరీర్ : 'సీతారామం'తో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన మృణాళ్, ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. రీసెంట్‌గా 'డెకాయిట్' సినిమాతో అలరించి మంచి విజయాన్ని అందుకుంది. ఇక హిందీతో పాటు తమిళ ఇండస్ట్రీలోకి కూడా అడుగుపెడుతూ తన కెరీర్‌ను విభిన్నంగా ప్లాన్ చేసుకుంటోంది. తన నేచురల్ యాక్టింగ్, క్లాసీ ఫ్యాషన్ సెన్స్‌తో ప్రతీ ఫోటోషూట్‌లోనూ మ్యాజిక్ చేస్తున్న మృణాళ్ ఠాకూర్, రాబోయే రోజుల్లో అన్ని భాషల్లోనూ మరిన్ని బ్లాక్‌బస్టర్ విజయాలు సాధించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.








